# అరటి రైతులపై జగన్ మొసలి కన్నీరు : చైర్మన్ అమర్నాథ్

పులివెందుల, నవంబర్ 27, ప్రభాతవార్త

పులివెందుల ఎమ్మెల్యే మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అరటి రైతుల కష్టాలపై చూపుతున్న ప్రేమ అంతా కపటం అని మొసలి కన్నీరు మాత్రమేనని, ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ఈ ప్రాంత రైతులను పట్టించుకోలేదని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అన్నారు. గురువారం పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు అరటి పంటను తోటలను పులివెందు ల,సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్లు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ జగన్ మాటలన్నీ అబద్ధాలే అని పులివెందుల రైతులే చెబుతున్నారని తెలిపారు. పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారనీ గత ఐదేళ్లుగా వారు ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతున్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదనీ ఇవాళ అధికారం పోయిన తర్వాత, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవ డానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వస్తున్నారనీ ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో అంటున్నారన్నారు. అనంతరం సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసూరారెడ్డి మాట్లాడుతూ అరటి తోటలను పరిశీలించిన ప్పుడు రైతులు పడ్డ కష్టాన్ని, నష్టాన్ని చూసి మా మనసు కలచి పోయిందనీ ఐదేళ్ల అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం జగన్ మోహన్ రెడ్డి నిర్లక్ష్యాన్లికి, కపట ప్రేమకు నిదర్శనం. ఎన్నికల ముందు అరటి ధరలు, కొనుగోలుపై ఆయన చెప్పిన అన్నీ అబద్ధాలేనని నేడు స్పష్టమైందనీ రైతులను ఇకనైనా తప్పుదోవ పట్టించడం మానుకోవాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయా రని, ఆయన చేసే ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో ఎవరు లేరని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించండి

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 27 ప్రభాతవార్త




పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మండలం ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మండల తహసిల్దార్ యన్.క్రాంతి కుమార్ ను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ అవకతవకలను రెవిన్యూ రికార్డులను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ప్రజలు భూ సమస్య పరిష్కరించేందుకు ఎంతో ఆశగా రెవెన్యూ కార్యాలయాలకు వస్తారని కావున వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ.రాజష్ మరియు విఆర్వోలు, విలేజ్ సర్వేర్లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, మల్లీ, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, శంకర, రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు రమ్య రాయల్ ,శివ మోహన్ నాయుడు, రజాక్, వెంకటరమణ, వరప్రసాద్, ఆర్కే హేమంత్, వెంకీ, బోనాల ధన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కుటుంబానికి రైతన్న మీ కోసం..

పెండ్లిమర్రి, నవంబరు 27, ప్రభాతవార్త:



మండలంలోని పాత సంగటిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయాధికారి చంద్రా నాయక్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు వేయడం, సాగుకు టెక్నాలజీ తోడు కావాలని, అలాగే పంటలకు విలువ జోడింపు, రైతులకు ప్రభుత్వం మద్దతుగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తుందని రైతుల కుటుంబాలకు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు కుటుంబానికి తిరిగి తెలపాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుమంత్‌రెడ్డి, వ్యవసాయ, పశువైద్య సిబ్బంది, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణ ఆపాలంటూ ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

పీలేరు నవంబర్ 27 ప్రభాతవార్త:

పట్టణంలోని తిరుపతి మార్గంలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి ఎదురుగా ఉన్న వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాలకు ఏర్పాటు చేసి ఉన్న 30 అడుగుల రోడ్డు ఆక్రమణను ఆపాలంటూ గురువారం కాలనీ వాసులు, వీఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ తిరుపతి మార్గంలో నుంచి వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థ మీదుగా నాగిరెడ్డి కాలనీ వాసుల కోసం 30 అడుగుల రోడ్డు వదిలారన్నారు. ఆ రోడ్డులో పీలేరు గ్రామ పంచాయతీ వారు 20 అడుగుల సిమెంటు రోడ్డు సైతం నిర్మించారని, మిగిలిన 10 అడుగులను సిమెంటు రోడ్డుకు ఇరువైపులా మురుగునీటి కాలువల కోసం వదిలి పెట్టారన్నారు. అయితే తిరుపతి రోడ్డుకు ఆనుకొని ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసిన కొంతమంది 30 అడుగుల సిమెంటు రోడ్డును కేవలం 18 అడుగుల వెడల్పు వరకు కుదించి, మిగిలిన రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేయడం, వ్యంగంగా సమాధానాలు చెప్పడం చేస్తున్నారన్నారు. పీలేరు గ్రామపంచాయతీ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు కలుగుచేసుకుని, రోడ్డును ఆక్రమణల బారి నుంచి కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. అయితే ఈ విషయంపై ఇటీవల అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు స్పందనలో అర్జీ ఇచ్చినా కూడా మాకు న్యాయం జరగలేదన్నారు.

## టెంకాయల దుకాణంపై చెట్టు కూలి భారీ నష్టం

పెండ్లిమర్రి, నవంబరు 27, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం గంగనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతలలో టెంకాయల దుకాణంపై చెట్టు కూలింది. దీంతో దుకాణంలో ఉండే పూజ సామాన్లు దెబ్బతిని భారీ మొత్తంలో నష్టం జరిగిందని దేవస్థానం వారు ఆదుకోవాలని దుకాణాదారుడు బాలరాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై స్పందించిన ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణానాయక్, ఆలయ చైర్మన్ శిరిగిరెడ్డి రాజారెడ్డి, దేవస్థానం తరుపున దుకాణాన్ని పున: నిర్మాణం చేస్తామని తెలిపారు.

## ఏపీ ఎన్‌జీఓ నూతన కార్యవర్గం ఎన్నిక

కేవీ పల్లె నవంబర్ 27 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని వాయల్పాడు మండల ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారిగా నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారిగా నరసింహ, పరిశీలకులుగా జిల్లా కన్వీనర్ శ్రీనివాసన్ పర్యవేక్షించారు. ఎన్నికల్లో వాయల్పాడు మండల అధ్యక్షుడిగా వి. రాజేష్, కార్యదర్శిగా యు. గంగాధర్ అలాగే 12 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, అన్నమయ్య జిల్లా చైర్మన్ ఎం. వేణుగోపాలరెడ్డి, కడప జిల్లా కన్వీనర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## నిరుపేదలకు తౌహీద్ సొసైటీ వాటర్ క్యాన్ల వితరణ




బి. కొత్తకోట నవంబర్ 27 ప్రభాతవార్త :

నగర పంచాయతీ పీటీఎం రోడ్డు, ఆలేటి పల్లి రోడ్డు ప్రక్కన సుమారు 30 కుటుంబాలు గుడిసెలు వేసుకుని వలస జీవులు కూలితో జీవనం చేస్తున్నారు. వారికి తాగునీరు తెచ్చుకోవడానికి పాత్రలు లేని సమస్యను పోకనాటి వీధిలోని దారు తౌహీద్ ఆహాలే హదీస్ వెల్ఫేర్ మసీద్ సొసైటీ సభ్యులు గమనించారు. గురువారం ఆ గుడిసెల్లోని నిరుపేదలకు వెల్ఫేర్ సొసైటీ తరఫున వాటర్ క్యాన్లు తోపాటు మినరల్ వాటర్ నీటి ని సైతం మాజీ వైస్ సర్పంచ్ పాగొండ సమీవుల్లా ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. అదేవిధంగా పోకనాటి వీధిలోని వందమంది నిరుపేద మహిళలకు సైతం వాటర్ క్యాన్లు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తౌహీద్ వెల్ఫేర్ సొసైటీ మసీదు ప్రెసిడెంట్ టి ఎస్ ఖాజా పీర్, చిట్టా గంగిరెడ్డి, టిడిపి నాయకులు టీఎస్ అమీర్ భాష, సభ్యులు జి మహబూబ్ బాషా, హెచ్ ఫయాజ్, ఎస్ సౌఖత్ అలీ, అబ్దుల్ మునాఫ్, పెయింటర్ బాబు, ఎండి బావ జాన్, సుంకు షఫీ భాష, ఎజాజ్ ఖాన్, ఎస్ ఫయాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల జ్ఞానసంపద యువతకు ఆదర్శం

పీలేరు , నవంబర్ 27 ప్రభాతవార్త:



వృద్ధుల జ్ఞానసంపద యువతకు ఆదర్శమని డాక్టర్ శ్రీగిరీష అన్నారు. గురువారం మండలంలోని జాండ్ల లో ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్య సేవల కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన మధుమేహం. రక్తపోటు, మాత్ర సేవలలు. సాధారణ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు నిర్వహించి నెలు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వృద్ధాప్యం సహజమని, ఇదో రెండో బ్యాలమని, జాపకశక్తి తగ్గడం, నిద్రలేమి, కుంగుబాటు, మలబద్ధకం, త్వరగా అంటువ్యాధులకు గురికావడం, ఆరోగ్య సమస్యలు సర్వసాధారణమని తెలిపారు. వృద్ధులకు తగిన ఆరోగ్య సేవ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఐవో కొండయ్య, ఏఎన్ఎం కృష్ణమ్మ, సీహెచ్ లావణ్య, డీఈవో సుద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత..

పెండ్లిమర్రి, నవంబరు 27, ప్రభాతవార్త:




ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం పెండ్లిమర్రి పోలీసు స్టేషన్ నందు పిచ్చి మొక్కలు, రాళ్లను తొలగించి పరిశుభ్రతకు పచ్చదనం తోడైతేనే నిండైన కల అని పీఎస్ ముందు అందమైన పూలమొక్కలను ఎన్ఎస్ఎస్ థీమ్ సాంగ్‌తో ఎన్ఎస్ఎస్ అధికారులు నాటారు. దత్తత గ్రామమైన సమైక్య నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలా శానిటైజ్ చేసుకోవాలో ఒక నాటిక ద్వారా వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో రాజగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులతో వినోదాత్మకంగా ప్రజలను చైతన్యవంతులను చేశారు. ప్రిన్సిపల్ ఇందిర అంశాలన్నిటినీ ప్రణాళిక వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్‌గౌడ్, సీఐ మోహన్, స్టేషన్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు గుర్తింపు

బద్వేలు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త :



వైఎస్సార్‌సీపీ పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని వారికి పార్టీ ఎల్లవేళలా అండంగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, వైస్సీఈ స్టేట్ ఆర్గనైజర్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డిలు అన్నారు. గురువారం బద్వేలు మండల పరిధిలోని బయనపల్లెలో గల బొజ్జిరెడ్డి కళ్యాణమండపంలో నియోజకవర్గ గ్రామ, వార్డు కమిటీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణానికి పునాది పటిష్టత ఎంత అవసరమో, పార్టీ అనే బలమైన భవనానికి కార్యకర్తలు అలాంటి పునాదులతోనే సమానమని, కావున వారి అభివృద్ధి మరియు వారి సంక్షేమం రెండు పార్టీ చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి ,రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, కేశవరెడ్డి, వంకెల పోలిరెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ రమణారెడ్డి, వేంకటేశ్వర్లు తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు చిట్వేలిలో జనవాణి కార్యక్రమం.

చిట్వేలి, నవంబర్ 27, ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన మండల ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని త్వరితగతిగా పరిష్కరించేందుకు నేడు శుక్రవారం ఉదయం 9:30 కు ఎంపీడీవో కార్యాలయంలో మొదటి జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. త్రాగునీరు,రోడ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్తు, భూ సమస్యలు తదితర ఫిర్యాదులను సంబంధిత అధికారులు స్వీకరించి వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని వారన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు జనవాణి సేవలు ఉపయోగించుకోవాలని మండల జనసేన నాయకులు తెలియపరిచారు.

## టీడీపీలో చేరిన పలువురు

సిద్ధవటం నవంబర్ 27 ప్రభాతవార్త

టీడీపీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో గురువారం కోటపాటి సుబ్బమ్మ టీడీపీ పార్టీలో చేరారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మకు రాజంపేట టీడీపీ కార్యాలయంలో జగన్మోహన్ రాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా..




**'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా కాఫీ పరిమళం.. ఆ ఘుమఘుమల గురించి తెలిసిందే! ఇంకా కొత్తగా ఏం తెలుసుకుంటాం అంటారా? కాఫీ అనే సబ్జెక్ట్ సముద్రమంత! దాని గురించి ఎంత తెలుసుకున్నా తక్కువే అంటారు 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా రాణిస్తున్న శ్రీరాజాకలిదిండి చాందిని. ఆ కాఫీ గూర్చి తెలుసుకుందాం..**

నా స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్లూరు. నాన్న చంద్రశేఖర్‌రాజు, వ్యవసాయం చేసేవారు. వ్యాపారవేత్త కూడా. అమ్మ లత గృహిణి. చిన్నప్పట్నుంచీ ఏదైనా కొత్తగా ప్రయత్నించు అనేవారు అమ్మానాన్నలు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశాక పుణెలో రెండేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. పెళ్లైన తర్వాత ఎంబిఎ చేయడం కోసం యుకె వెళ్లాను. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్ నుంచి న్యూవెంచర్ క్రియేషన్‌లో ఎంబిఎ చేశా. కొన్ని క్లాసులు సుదీర్ఘంగా సాగేవి. అలాంటప్పుడు బోర్ కొట్టకుండా మా కాలేజీ ముందుండే ఓ కేఫ్‌కి వెళ్లేదాన్ని. అక్కడ కాఫీ రుచి చాలా ప్రత్యేకంగా ఉండేది. ఆరాతీస్తే అవి స్పెషాలిటీ కాఫీలన్నారు. అంతవరకూ నేను తాగిన ఆర్టిఫిసియల్ ఫ్లేవర్డ్ రుచులకూ, వీటికీ చాలా తేడా ఉంది. ఇవి ఎందుకింత ప్రత్యేకం అని రిసెర్చ్ మొదలుపెట్టా.

ది బెస్ట్ కాఫీని నిర్ణయించడంలో 100 పాయింట్లు ఉన్నాయనుకుంటే.. ఈ స్పెషాలిటీ వాటికి 80 కంటే ఎక్కువ పాయింట్లు ఇస్తారు క్యూగ్రేడర్లు. కాఫీ పరిమళం, రుచిని నిర్ణయించే నిపుణులచే క్యూగ్రేడర్లు అంటారు. వైన్, టి రుచులని నిర్ణయించేందుకు సమోలియర్స్ అని ఎలా ఉంటారో, అలా ఈ కాఫీ రుచి కోసం క్యూ గ్రేడర్స్ ఉంటారు. ఇందుకు ప్రత్యేకంగా లైసెన్స్ కూడా ఉంటుంది. ఈ స్పెషాలిటీ వాటిల్లో ఎక్కడా కృత్రిమ రుచులు, చికోరి వంటి వాటిని కలపరు. కాఫీ గింజల ఎంపిక, వివిధ ప్రక్రియల్లో రోస్ట్ చేయడంలోనే ఆ రుచంతా దాగి ఉంటుంది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాల్లో పండించిన గింజలని మాత్రమే ఇందుకు వాడతారు. మనదేశంలో చిక్‌మగళూరు, కూర్గ్, తమిళనాడు వంటి ప్రాంతాల్లో పండించిన అరాబికా గింజలని ఇందుకు ఎంచుకుంటారు.

బ్రెజిల్, ఇటలీ, లండన్ వంటిచోట్ల తిరిగి నిపుణులని కలిసి ఈ కాఫీల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కొవిడ్ సమయంలో ఇండియాలోనే ఉన్నా. అప్పుడేం చేయాలో తోచేది కాదు. ఆ సమయంలో ఒక కేజీ సామర్థ్యం ఉండేరోస్టింగ్ మెషీన్ కొనుక్కొని సొంతంగా ప్రయోగాలు చేశా. కొంతమంది ఎస్టేట్ యజమానులని కలిసి వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తరవాత.. చుట్టుపక్కల కేఫ్‌లకు వాళ్లు కోరిన రుచుల్లో కాఫీ పొడిని సరఫరా చేయడం మొదలుపెట్టాను. సాధారణంగా నాలా ఇండిపెండెంట్ రోస్టర్‌లు చాలా తక్కువగా ఉంటారు. పెద్ద పెద్ద రెస్టరంట్లూ, సంస్థల్లో అక్కడే మెషీన్లు పెట్టి రోస్ట్ చేస్తూ ఉంటారు. నాకు మాత్రం సొంతంగా పెట్టుకుని రాణించాలనిపించింది. అలా 'ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్' సంస్థను



స్థాపించా. కాస్త అనుభవం వచ్చాక.. ఇటలీలోని ఫ్లోరెన్స్‌కి వెళ్లి అక్కడి కాఫీ కోర్సులు నేర్పించే ఎస్ప్రెసో అకాడమీ నుంచి ప్రొఫెషనల్ రోస్టర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా. ఆ సమయంలో మా పాప చిన్నది. తనని మా అమ్మ దగ్గర వదిలి ఈ పరీక్షలకు హాజరయ్యా. ఆ తరవాత కాఫీ గింజల ఎంపిక కోసం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా గ్రేడింగ్ చేసుకోనేందుకు వీలుగా క్యూ గ్రేడర్‌గా మారాలనుకున్నా. ఇందుకూ శిక్షణ తీసుకున్నా. పరిమళం, రుచి, ఆకారం ఆధారంగా కాఫీ గింజలని ఎంచుకోవడం నేర్పిస్తారు. ఇక కాఫీ రుచి నిర్ణయించడానికి కప్పింగ్ చేయడం అంటారు. ప్రపంచ వ్యాప్తంగా దొరికే కాఫీ పొడులని సబ్‌స్క్రైబ్ చేసుకుని వాటి రుచి చూసేదాన్ని. ఆ సమయంలో గీషా వంటి ఎన్నో ఖరీదైన కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు చిక్‌మగళూరు రైతులతో కలిసి ఈ గింజల్ని సేకరిస్తున్నా. దేశవ్యాప్తంగా 60 మంది క్యూ గ్రేడర్స్ ఉంటే అందులో నేనొక్కదాన్ని. ప్రస్తుతం ఐదుకేజీల ప్రొబాట్ రోస్టర్‌తో.. ఎస్ప్రెసో, సింగిల్ ఎస్టేట్ పోరోవర్స్, కోల్డ్ బ్రూ బ్లెండ్స్ కాఫీలకు అవసరం అయిన కాఫీ పొడులని కేఫ్‌లు, రెస్టరంట్లకు అందిస్తున్నా. స్పెషాలిటీ కాఫీ రంగంలో మాదైన ముద్ర ఉంది. త్వరలో ఈకామర్స్‌లోకి వచ్చి రిటైలర్స్‌కి చేరువ్వాలనేది నా లక్ష్యం.

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



**చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.**

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబం లో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..** తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు.

## రైతన్న మీ కోసం సర్వే ముమ్మరం

కలికిరి, నవంబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో రైతన్న మీ కోసం కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఇప్పటికే 4వేల మంది రైతుల ఇంటికి అధికారులు వెళ్లి రైతన్న మీ కోసం కార్యక్రమంపై ప్రజలకు వివరించి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కలికిరి మండల వ్యవసాయాధికారిణి హేమలత ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో హహ్మద్‌రియాజుద్దీన్ మరియు అధికారులకు ఆదేశాలిస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ కార్యక్రమం విజయవంతం దిశగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవడంతో కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసగాళ్ల గుట్టు రట్టు

కడప క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:




ఆరుగురు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పులివెందుల పీఎస్‌లో మే నెల 27వ తేదీ మరియు జూన్ 3 2025 మధ్య కంప్యూటర్ వనరులను ఉపయోగించి అత్యాధునిక సాంకేతికతతో కూడిన మోసపూరిత గుర్తింపు మరియు దోపిడీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. బాధితుడు పుట్లూరు ప్రకాశం రెడ్డికి ముంబై నుంచి సీబీఐ నుంచి కాల్ చేస్తున్న మోసపూరిత కాల్స్ వచ్చాయి. నరేష్ గోయల్ మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్నట్లు గోయల్ నివాసంలో దొరికినట్లు నకిగా ఏటీఎం కార్డులు చూపించి అతన్ని తప్పుగా లింక్ చేశారు. బెదిరింపు మరియు ఒత్తిడికి లోనై ప్రకాశం రెడ్డి రూ.1,62,83,000 మోసగాళ్లకు బదిలీ చేశారు. అయినప్పటికి వారు మరింత డబ్బు డిమాండ్ చేశారు. భయం మరియు ఒత్తిడికి లోనై ప్రకాశం రెడ్డి గుండె పోటుతో మరణించాడు. కుటుంబ పెద్దల సలహా మేరకు ఆయన కుమారుడు పులివెందుల పీఎస్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయడంతో నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందుతులు మధు, రోషన్, అర్జున్‌తో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 1,05,300 నగదు, 4 సెల్‌పోన్లు స్వాధీనం చేయడం జరిగిందన్నారు.

# సాగు మెళకువలు పాటించాలి

కడప, నవంబర్ 27, ప్రభాతవార్త :

అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ సహకారాన్ని అందిపుచ్చుకుని.. సాగు విధానాల్లో మెళకువలు పాటిస్తేనే.. రైతులు వ్యవసాయంలో ఫలిస్తారని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. 4వ రోజు గురువారం జిల్లాలోని వేముల మండలం వి.కొత్తపల్లె గ్రామంలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 4వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,46,471 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మసేద్య, పశుసంవర్ధక శాఖ, డ్వామా, అనుబంధ శాఖల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



**PUBLIC NOTICE**

It is hereby informed to the public that my client's bank rep. by Branch Manager, ANDHRA PRADESH GRAMEENA BANK, Vallur Branch, intended to sanction for below mentioned schedule property in favour of **Shaik Prasad**. He lost his original link Doc. No.**2842/2005** and Doc.No.**2286/2003**, Somewhere and not traced out as per Police Certificate, issued by C.K. Dinne P.S., Kadapa. So if anyone having objection against the property and the same may be intimated to Branch Manager, ANDHRA PRADESH GRAMEENA BANK, Vallur Branch within **7 days** for compliance.

**SCHEDULE :** The property is situated at YSR District, Kadapa Urban Sub-District, Kadapa Municipal Corporation area limits, Akkayapalli Village fields in sy.no.33/2 an extent Ac.0-94 cents, an extent of Ac.0-091/2 cents Plot No.4 & 5 to an extent of Ac.0-03 cents for 145.3 sq yards of vacant site within the following boundaries: **East:** Plot No.5 of Shaik Khadar Sharif and D.No.58/380-6 house. **West :** Plot No.3, D.No.58/380-3 house, **North:** Road, **South:** K. Imama Basha, D.No.57/434-22 house and S. Shabeeha Parveena, D.No.57/418-24 house.

Kadapa Date : 27-11-2025

**G. VENKATESWARA REDDY**
Advocate, KADAPA, Cell : 9948092702.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



ఒంటిమిట్ట నవంబరు.27(ప్రభాత వార్త)

మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బస్టాండులో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం నూతనంగా పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి .జగన్మోహన్ రాజు హాజరయ్యారు. మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏవన్ కాంట్రాక్టర్ ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభమై పచ్చ జెండ రెపరెపలాడడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి అడ్డలూరి ముద్దుకృష్ణారెడ్డి, కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల ప్రభుత్వ తీరు సరికాదు

ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. గురువారం ప్రొద్దుటూరు లోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాలలో నిర్వహించాన సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిందని, ఆ హామీలు నిజమని నమ్మి సహకరిస్తే సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నదని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగులను దగా చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న హామీని కూటమి పెద్దలు మరిచినట్లున్నారన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని పదేపదే ప్రకటనలు చేస్తూ, మరోపక్క ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడకపోతే ఉపాధ్యాయులను కూడగట్టి పోరాటాలకు సన్నద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిరవీంద్రుడు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గంగాధర్, ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షుడు ఎస్. ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.

## పెద్దేరు ఆయకట్టులో ప్రతి ఎకరం సాగు

తంబళ్లపల్లె నవంబర్ 27 ప్రభాతవార్త ః



మండలంలోని పెద్దేరు ప్రాజెక్ట్ ఆయకట్టులోని ప్రతి ఎకరం సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్ కోరారు. గురువారం ప్రాజెక్టు ఆవరణంలో జరిగిన ఆయకట్టు రైతుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు కుడి కాలువ కింద 8.6 కిలోమీటర్లు ఎడమ కాలువ కింద 8.2 కిలోమీటర్లు సుమారు 4000 ఎకరాలు సాగుకు తీర్మాణించినట్లు తెలిపారు. రైతులు రబీ సీజన్ కు వేరుశనగ, మొక్కజొన్న, వరి, టమోటా, వాణిజ్య పంటలు వేసుకోవాలని సూచించారు. ఆయకట్టు రైతులు నీటి వృధా కాకుండా పంటలు సాగు చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు మెంబర్లు గంగిరెడ్డి, శివ నాగిరెడ్డి, తేజ మూర్తి నాయుడు, మాజీ సర్పంచ్ లు కృష్ణమూర్తి నాయుడు, రాము, మాజీ ఎంపిటిసి ఓబులేసు, జనసేన నరసింహులు, డీలర్ నారాయణస్వామి, ఉప సర్పంచ్ రాజన్న, వెంకటస్వామి, కాయలపల్లి మల్లికార్జున, శ్రీనివాసులు, కిట్ట, మల్లయ్య, లస్కర్ శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ప్రభుత్వ వసతి గృహాన్ని కొనసాగించాలి

ఎడ్యుకేషన్ నవంబర్ 27 ప్రభాతవార్త :

బద్వేల్ నియోజకవర్గం టేకూరుపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను తిరిగి కొనసాగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. అక్కడ ఉన్నటువంటి వార్డెన్ అసమర్థత వల్ల స్ట్రెంతు లేరనే నెపంతో హాస్టల్ మూశారు. అయితే ప్రభుత్వ బిల్డింగ్ అయిన ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో అక్కడ ఉన్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా దాన్ని మళ్ళీ కొనసాగించాలని చెప్పి ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ కడప జిల్లా కన్వీనర్. డిమాండ్ చేశారు. అనంతరం కడప జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డిడి సరస్వతిని కలిసి సమస్యపై చర్చించారు. డిడి సరస్వతి స్పందించి ఉన్నత అధికారులు చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా నాయకులు పి. ప్రసాదు వినయ్ మరియు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన తనిఖీ

చిన్నమండెం నవంబర్ 27 ప్రభాత వార్త:



మండలంలోని టి చాకిబండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారైన ఆదినారాయణ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు కావల్సిన అవసరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మధ్యాహ్నం భోజన నిర్వహణ మరియు వసతులు పర్యవేక్షించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

పెనగలూరు నవంబర్ 27 ప్రభాతవార్త




మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, కార్యకర్తలను అధైర్య పడవద్దు అని హితవు పలికారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టిగా ఎలక్షన్ చేస్తేనే గెలిచారని అది మరిచిపోద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎంజెర్ల నారాయణరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, మాజీ ఎంపీపీ లారీ సుబ్బరాయుడు, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ షామీర్ భాష, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పీకే నాయుడు, వేణుగోపాల స్వామి ఆలయం ధర్మకర్త జిలకర సుబ్బయ్య, నారాయణ నెల్లూరు మాజీ సర్పంచ్ మొలకల మల్లికార్జున, మాజీ సర్పంచ్ పిచ్చయ్య, కాకర్ల వారి పల్లి సర్పంచ్ పెరుగు చంద్రమౌళి, సిద్దవరం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, కొరముట్ల వెంకటసుబ్బయ్య, నియోజవర్గ కార్యనిర్వ కార్యదర్శి తాటి బోయిన ధన, నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి కోలా మురళీకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వరావు నాయుడు, యూనిట్ ఇంచార్జ్ రాంప్రసాద్ నాయుడు, బూత్ ఇంచార్జ్ వీరాపల్లి హరి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణయ్య, ఎన్ ఆర్ పురం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ ముక్కర శంకర్ నాయుడు, ముద్రపల్లి పాలూరు సుధా, పుచ్చకాయల కిష్టయ్య, మారం రెడ్డి శివ, మాజీ సర్పంచ్ పెరుగు జయరామయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం

మైదుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:



మండలంలోని విశ్వనాథపురం హరిజనవాడలో కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు పెరటి కోళ్ల పెంపకంపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కెవికె అధిపతి మరియు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ యం.బాలకృష్ణ మాట్లాడుతూ మానవ ఆహారంలో కోళ్ళు, గుడ్లు, మరియు మాంసం ప్రాముఖ్యత, పోషక విలువల గురించి అలాగే కోళ్ల పెంపకం ద్వారా గిరిజనలు అదనపు ఆదాయాన్ని పొంది జీవనోపాధికి మెరుగుపరుచుకోవచ్చని తెలియజేశారు. అనంతరం శాస్త్రవేత్త పశు వైద్యం డాక్టర్ విజయ నిర్మల మాట్లాడుతూ కోడి పిల్లలలో బ్రూడింగ్ యాజమాన్యం, వివిధ రకాల కోళ్ల (వనరాజు, గ్రామ ప్రియ, శ్రీనిధి, వన శ్రీ, కడక్ నాథ్ రకాల) గురించి వివరించి గుడ్ల మరియు మాంసం ఉత్పత్తి కొరకు అనువైన రకాలను తెలియజేసి, దాన యాజమాన్యం, కోలల్లో వచ్చే వ్యాధులు, వాటి నివారణ, టీకాలు మరియు నట్టుల నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మీరాకుమారి, ఏఎంఏ, ఆర్ఎస్‌కె, విశ్వనాధపురం చిన్న సుబ్బరాయుడు, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్‌కు సన్మానం

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 27, ప్రభాత వార్త




ఇటీవల బదిలీలపై చిన్నమండే ఏపీ మోడల్ స్కూల్లో ఎకనామిక్స్ లెక్చరర్ గా పని చేస్తూ లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్‌కు బదిలీ అయిన ప్రియాంక ఈ మధ్యన వెలుబడిన డీఎస్సీలో ప్రిన్సిపాల్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌గా ఎంపికైన ప్రియాంకకు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ ఉపాధ్యాయులు గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ ప్రియాంక అతి చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు చేపట్టారని ఆమె ఎకనామిక్స్‌గా పిజిటి ఎంపిక మండలంలో విధులు నిర్వహించి బదిలీపై లెక్కింపులకు వచ్చి తన విధులు నిర్వహిస్తూ ప్రిన్సిపాల్‌గా డీఎస్సీలో ఎంపీ కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అలాగే ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జండర్ సమానత్వంపై ట్రైనింగ్ మరియు ర్యాలి

మైదుకూరు,నవంబర్ 27, ప్రభాతవార్త:



జండర్ సమానత్వంపై స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో పలువురు మాట్లాడుతూ సంఘ స్థాయిలో జెండర్ పాయింట్ పర్సన్ని, గ్రామ సమాఖ్య, సోషల్ యాక్షన్ కమిటీ పంచాయితి, జెండర్ పంచాయితీ ఫోరంని, మండల సమాఖ్య స్థాయిలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ని ఏర్పాటు చేశామని చెప్పడం జరిగినది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ నెల 23 వరకు ప్రతి సంఘ, గ్రామ సమాఖ్య స్థాయిలో మరియు మండల సమాఖ్య స్థాయి సమావేశాలు జరిపి జండర్ సమానత్వంపై అవగాహనా కల్పించాలన్నారు. అనంతరం మహిళలపై మాట్లాడుతూ ఆడపిల్లలు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, సీ.ఐ రమణారెడ్డి, ఎస్ఐ సుబ్బారావు, ఏ.పి.ఎం జయరాజ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ శ్రీదేవి,ప్రశాంతి ,సిసిలు శివగంగి రెడ్డి, లెనిన్ చెంద్ర రెడ్డి, కళావతి, రసూల్, అకౌంటెంట్ రెడ్డమ్మ, గ్రామసమాఖ్య ఓ.బి లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజకు తరలిరండి

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో వెలసియున్న శ్రీ అయ్యప్ప దేవస్థానంలో 29న శనివారం జరిగే పడిపూజ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలి రావాలని ఉత్సవ కమిటీ కన్వీనర్ మార్పూరి సుదాకర్‌నాయుడు, వైస్‌ఛైర్మెన్ జర్మనీరాజులు పిలుపునిచ్చారు. గురువారం ఆలయం వద్ద కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం అయ్యప్పస్వామి ఆలయంలో ఉదయం గణపతిహోమం, కలసాభిషేకం, సాయంత్రం పడిపూజ, స్వామివారికి పుష్పాభిషేకం వైభవంగా జరుగుతుందన్నారు. ప్రతిఏటా తహరాలోనే పడిపూజ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. పడిపూజ సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులకు అన్నప్రసాదం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి నాయకులు శివమూర్తి, ఆనందనాయుడు, భగవాన్, బి.వేణుగోపాల్, ముద్దుక్రిష్ణ, యోగి, రవి, నాగరాజు పాల్గొన్నారు.

## మిద్దింటి కిషోర్‌ను పరామర్శించిన ఎంపి మిథున్‌రెడ్డి

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



కిషోర్‌ను పరామర్శిస్తున్న ఎంపి

వాహన ప్రమాదంలో గాయాలకు గురై చికిత్సలు పొందుతున్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్‌ను రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి పరామర్శించారు. గురువారం ఎంపి మదనపల్లెకు విచ్చేసిన సందర్భంగా దేవతానగర్‌లో ఉన్న మిద్దింటి కిషోర్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకొన్నారు. ఎంపి వెంట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి రెడ్డమ్మ, వెలుగుచంద్రా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కిరణ్‌కుమార్

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఓసూరి కిరణ్ కుమార్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్‌స్వామి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో తనను గుర్తించి రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యదర్శిగా ఇవ్వడం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాదవ్, ప్రధాన కార్యదర్శి మదూకర్, రాష్ట్రమంత్రి సత్యకుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికోసం శాయశక్తులా కృషి చేస్తానని, రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పనిచేస్తానని తెలిపారు.

## తార ప్లాంట్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

ముద్దనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముద్దనూరు పులివెందుల ప్రధాన జాతీయ రహదారి పెద్ద దుద్యాల సమీపంలోని తార ప్లాంట్ ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనలో ప్లాంట్ యజమానికి ఆస్తి నష్టం చేకూరినట్లు యజమాని తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి ప్లాంట్ ఆవరణలోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ముందుగా సిసి కెమెరాలను ధ్వంసం చేసి విలువైన సామాగ్రిని దగ్ధం చేసినట్లు ప్లాంట్ యజమాని పేర్కొన్నారు. ఈ ఘటనపై గురువారం ప్లాంట్ సూపర్వైజర్ ప్రతాప్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గురువారం సిఐ దస్తగిరి ఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలపరిషత్ కార్యాలయంలో గురువారం వైఎస్ ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా అకాల మరణం చెందిన ఎంపిపి కుసుమకుమారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ లతీఫ్‌ఖాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. అభివృద్ధి పథంలో మండలం ముందుండాలన్నారు. రబీసీజన్‌లో వేరుశెనగ కాయలు రైతులు తక్కువుగా వేశారని దాని ప్రత్యామ్నాంగా సీజన్‌లో రైతులకు కొత్తరకం సీడ్ కాయలు మంజూరు అయ్యాయన్నారు. గతంలో 10వ తరగతి ఫలితాల్లో 82శాతంతో ఉత్తీర్ణత అయ్యారని ఈఏడాది అధికశాతం ఉత్తీర్ణత సాధిస్తామన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఓ, డిప్యూటి ఎంపిడిఓ గఫూర్, ఏఈ మస్తాన్‌వల్లి, విద్యాశాఖాధికారి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త



రైతు సంక్షేమ ప్రధాన లక్ష్యంగా కూ టమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెదేపా మండల ఇన్చార్జ్ యనుముల మదన్ మోహన్ తెలిపారు. గురువారం మద్దిరేవుల, బూడిదగుంటపల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకొని వారి సమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులుకు అందిస్తున్న సబ్సిడీ మరియు వ్యవసాయ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో రాజకుమారి, హెచ్. ఓ సింధూరి, తెదేపా నాయకులు ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు ఓబులేసు, మల్లీ కార్జున వ్యవసాయ అధికారులు,సచివాలయ సిబ్బంది రైతులు మరియు మద్దిరేవుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాసేవయే పరమావధిగా సేవలందించాలి

కడప కార్పొరేషన్, నవంబర్ 27 ప్రభాతవార్త:



క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, ప్రజల నుండి ఫిర్యాదులు అందకుండా ప్రజాసేవయే పరమావధిగా భావించి ప్రజలకు పనిచేయాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ పారిశుద్ధ్య అధికారులకు కార్మికులను ఆదేశించారు. గురువారం నగర పర్యటనలో భాగంగా 33వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని చిన్న వీధులలో వెళ్ళేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ కడపలో భాగంగా నగరంలోని అన్ని డివిజన్ లను సమస్యలు లేని డివిజన్లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, శానిటరీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జార్ఖండ్ యువకుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త.

జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ విషాదకర సంఘటన గురువారం వెలుగు చూసింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రం హుస్సేన్ బాద్ జిల్లా జామియా గ్రామానికి చెందిన రాంప్రీత్ వార్ కుమారుడు మోతీరావ్ వార్ (23) రాజంపేటకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి శ్రీనివాసులు దగ్గర పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మోతీరావ్ వార్ పోతుబోలు వద్ద ఓ ఇంటిపని చేస్తూ అక్కడ బస చేస్తున్నాడు. ఇతను పోతబోలు గ్రామం, కురవపల్లి సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## యువతి ఆత్మహత్యా యత్నం

మదనపల్లెక్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త.

మదనపల్లె లో ఓ యువతీ కుటుంబ కలహాల కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చేరింది. గురువారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక చంద్రకాలనీలో నివాసముంటున్న షంషీర్ భార్య రుబియా కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడింది. దంపతులిద్దరూ మాటా, మాటా అనుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రుబియా ఇంట్లో నే మోల్డింగ్ కమ్మీ కి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయాకు రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా రమేష్‌నాయుడు

సుండుపల్లి, నవంబర్ 27,ప్రభాతవార్త :



మండల టిడిపి కొత్త అధ్యక్షుడిగా చప్పిడి రమేష్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు తమ్ముడు రమేష్ నాయుడును పార్టీ అధిష్టానం అధికారికంగా మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించింది. రాజంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో సుండుపల్లి మండల టిడిపి శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత కంచన. రెడ్డయ్య, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేస్వర్లునాయుడు, శివకుమార్‌నాయుడు, దామోదర్‌నాయుడు, మహేష్ వర్మ (క్లస్టర్‌ఇంచార్జ్),యూసుఫ్, ఫయాజ్, సిద్దులయ్య (గ్రానైట్), అశోక్ ,నాగార్జున ,చలపతి, సుంకర మదన్ కుమార్, బండి చంద్రశేఖర్ ,గరికపాటి రమణయ్య ,బండి సుధాకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవిత భీమా అమలు చేయాలి

పీలేరు నవంబర్ 27 ప్రభాతవార్త:



దివ్యాంగులకు జీవిత బీమా అమలు చేయాలని ఆదర్శ వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు పి.వి. చలపతి అన్నారు. గురువారం ఎస్ఐసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము కూడా వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నామని. తమకేమైనా ఇబ్బందులు జరిగితే తమ కుటుంబాలు ఇబ్బందులకు గురవుతాయని తెలిపారు. తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఇన్సూరెన్స్ పాలసీ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ వెంకటరమణ, గౌస్ బాషా పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ముద్దనూరు,నవంబర్ 27 ప్రభాతవార్త:



మండలంలోని మంగపట్నం గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గము టిడిపి ఇంచార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమము కొరకు అను నిత్యం పని చేస్తున్నారు అని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను ప్రతి రైతు సద్వినియోపరుచుకొని లాభసాటి వ్యవసాయం పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని గురువారం వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో అన్నారు. మండల ప్రత్యేక అధికారి రఘురాం మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోపరుచుకునేలా సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తుందని, వ్యవసాయ పథకాలను సద్వినియోపరచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, ఎంఏవో వెంకటకృష్ణారెడ్డి, వ్యవసాయ సిబ్బంది, మండల టిడిపి నాయకులు చింత శివరామిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం.

చిట్వేలి, నవంబర్ 27, ప్రభాతవార్త:

భాకరాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని చెర్లోపల్లి, రాజుకుంట గ్రామాలకు శుక్రవారం మరియు శనివారం రెండు రోజులు పాటు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి జివి చలపతి అన్నారు. గురువారం తాను మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థను పునరుద్దించబడి,నిరంతర సరఫరాను అందించేందుకు చేపడుతున్న ఆర్డీఎస్ (ళిదీళీ ) పనుల్లో భాగంగా సరఫరా నిలిపివేత ఉంటుందన్నారు. ఇబ్బందిని గమనించి రైతులు, గృహ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ చలపతి కోరారు.

## అయ్యప్ప మహా పాదయాత్రకు ఘన స్వాగతం

పులివెందుల నవంబర్ 27 ప్రభాతవార్త :



నియోజకవర్గం లింగాల మండలం అంబకపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గురుస్వామి బండి శ్రీనివాస రెడ్డి అయ్యప్ప మాల ధరించి చేపట్టిన మహా పాదయాత్ర గురువారం పులివెందుల నియోజకవర్గంలో చేరుకున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణాలోని జోగులాంభ శక్తిపీఠం నుంచి అమ్మవారి ఆశీస్సులతో మొదలైన ఇద్దరు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర గురువారం లింగాల మండలం రాముట్లపల్లె గ్రామానికి చేరుకుంది. అంబకపల్లె అవులస్వామీ బృందం శబరిమల మహా పాదయాత్ర చేపట్టింది. రామట్లపల్లె వైఎస్ఆర్సిపి సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి అయ్యప్పల మహా పాదయాత్ర గురుస్వామినీ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహా పాదయాత్ర స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. నెల రోజుల కు పైగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాగే మహా పాదయాత్రలో ఉన్న గురుస్వాముల నుంచి వైఎస్ఆర్సిపి సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో రామట్లపల్లె గ్రామ అయ్యప్ప బృందం పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ...

ముద్దనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త:

కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో మండల పరిధిలోని కమ్మవారి పల్లి గ్రామ సమీపంలో గురువారం నాడు మరమ్మతుల కారణంగా ఆగి ఉన్న లారీని మరో లారీ ప్రమాదవశాత్తు ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ఈ ఘటనలో లారీ డ్రైవర్లకు ఎటువంటి ప్రమాదం జరగలేదని రెండు లారీలు దెబ్బతిన్నట్లు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి

పీలేరు, నవంబర్ 27 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న జడ్జి ఎ. మహేష్

డిసెంబర్13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని 11వ అదనపు జిల్లా జడ్జి ఎ. మహేష్ అన్నారు. గురువారం ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మోటారు వాహన కేసులు అధిక సంఖ్యలో పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఎక్కువ సంత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.

## ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం

పులివెందుల నవంబర్ 27 ప్రభాతవార్త :



వేముల మండలంను ప్రతి ఒక్కరూ ఆదర్శ మండలంగా తీర్చి దిద్దటనికి సహకరించాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేద్దాం అని జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా గంగాదేవి అధ్యక్షతన, మండల సర్వసభ్య సమావేశంను ఇంచార్జి ఎంపిడిఓ రంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగా దేవి జెడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్నీ పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు లీలావతి, నరసింహ రెడ్డి,ఎంపీటీసీలు మరకా మల్ రెడ్డి, బాబ్జాన్,లక్ష్మి దేవి, కోఆప్షన్ సభ్యులు మండి మాఫీరా,డాక్టర్ శరణ్య, ఏపియం ఆంజనేయులు, సర్పంచ్‌లు, నాగేళ్ళ పార్వతమ్మ,చెన్నారెడ్డి, నాగప్ప, నిర్మల ,అర్జున,అదికారులు ఉమామహేశ్వరి, ఏ ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి,యం ఈ ఓ రఫిక్,అరుణ్ కుమార్, నిత్యా,అదికారులు ఉన్నారు.

## రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:

కాశినాయన మండలం గంగనపల్లి గ్రామ సమీపంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం 100 కె. వి విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం వారికి సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద విద్యుత్ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రైతులు అధైర్య పడవద్దని చెరువులకు పూర్తిస్థాయిలో నీరు నింపడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెండ్యాల అందరివాడు : రాష్ట్ర చైర్మన్ డూండి రాకేష్



రైల్వే కోడూరు నవంబర్ 26 ప్రభాతవార్త

రైల్వే కోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల విజయ్ కుమార్ అందరివాడు అని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ రాకేష్ అన్నారు. గురువారం రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ మండపంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పెండ్యాల విజయ్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు చరిత్రలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించి అందులో పెండ్యాల విజయ్ కుమార్ అత్యంత ఘన మెజారిటీతో ఎన్నిక కావడం విశేషమన్నారు. అదేవిధంగా ఆర్య వైశ్యుల కోసం నిరంతరం శ్రమిస్తారని గట్టి నమ్మకం తనకు ఉందని ఆయన అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ పెండ్యాల విజయకుమార్ హుందాగలిగిన నాయకులని ఇటువంటి వారికి అటువంటి పదవి రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. రైల్వే కోడూరు వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ విజయ్ కుమార్ మంచి మనసున్న పారిశ్రామికవేత్తని ఎదిగేకొద్దీ ఒదిగే నాయకుడు అన్న లక్షణాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘానికి చెందిన ప్రధాన కార్యదర్శి కలువ మురళీధర్, కోశాధికారి పెద బెల్ల సుబ్బారావు, ఉప కార్యదర్శి సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, ఉప కోశాధికారి టంగుటూరి దశరథ తోపాటు రాష్ట్ర నాయకులు ఖాదీ గ్రామీణ చైర్మన్ కేకే చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ వై జయప్రకాష్, టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, మేడ వెంకటసుబ్బయ్య, కొప్పరపు నరసింహులు, అరవింద్, గునిశెట్టి రమేష్, కామిశెట్టి పార్థసారథి, యానాదిశెట్టి బృందం, వాకచర్ల సుబ్బారావు తోపాటు ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు పాల్గొని అనంతరం పెండ్యాల విజయ్‌కుమార్ దంపతులను సన్మానించారు.

## అనాధ శరణాలయాలలో దుప్పట్లు పంపిణీ



బద్వేలు నవంబర్ 27, ప్రభాతవార్త

బద్వేల్ స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఈ కిడ్జ్ విభాగం నందు"థాంక్స్ గివింగ్ దే"కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అనాధ శరణాలయానికి తీసుకెళ్లి విద్యార్థుల చేత వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్, దుప్పట్లు మరియు బట్టలు విద్యార్థుల చేత అందజేయించారు. పాఠశాలలో కూడా ఆయాలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ఏజీయం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన వారిలో సేవాగుణం అలబడుతుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు చిన్నప్పటినుండే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కృతజ్ఞత కలిగి ఉండడం, సేవాభావాన్ని నేర్చుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, కోఆర్డినేటర్స్ వినోద్, ఇందిర, స్వాతి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, పావని, రాజేశ్వరి, భారతి, ఏవో శ్రీనివాసులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలతో వ్యవసాయ అభివృద్ధి సాధ్యం



పులివెందుల నవంబర్ 27 ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మండల ప్రత్యేక అధికారి పి.రమాదేవి అన్నారు. గురువారం మండలంలోని రాగిమానుపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి, మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఈస్తూ పంచ సూత్రాలని ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత మరియు డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత మరియు సాగుకు టెక్నాలజీ జోడింపు మరియు ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత మరియు రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగిందదన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామనీ అదేవిధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల గడపగడపకు వ్యవ సాయశాఖ సిబ్బంది వెళ్ళడం ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయఅసిస్టెంట్ శివ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మాబున్ని తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ప్రీమియర్ లీగ్ క్రీడలు

గాలివీడు, నవంబర్ 27(ప్రభాతవార్త):

అద్వైత గురుకులం పాఠశాలలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ బి.ఇంద్రసేన ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యం సంతరించుకున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా, జాతీయ స్థాయిల్లో అవకాశం ఉండటంతో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు కూడా లభిస్తాయని గుర్తు చేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, రిలే రేసులు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి పలు విభాగాల్లో విద్యార్థులు పోటీపడనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డా.విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అవసరం



సంబేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

సంబేపల్లి మండలం మోటకట్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్) బేస్‌లైన్ టెస్ట్ ను గురువారం ఉదయం డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బేస్‌లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పిక్చర్ రీడింగ్, అక్షరాల గుర్తింపు, పదాల పఠనం, పేరాగ్రాఫ్ చదవడం, కథ అవగాహన వంటి అంశాలను పరీక్షిస్తున్నామన్నారు. గణితంలో సంఖ్యల గుర్తింపు, తీసివేత, గుణకం, భాగాకారం వంటి ప్రాథమిక నైపుణ్యాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాల ద్వారా ప్రతి విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నాడో తెలుసుకోవడంతో పాటు, ఏ పాఠశాలలు/క్లస్టర్లు/జిల్లాలు వెనుకబడి ఉన్నాయో స్పష్టత లభిస్తుందని చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2026 నాటికి ప్రతి విద్యార్థి ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలను సాధించేందుకు రేమిడియల్ బోధన, ప్రత్యేక శిక్షణలు అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ, చాత్రోపాధ్యాయినులు షేక్ అతియా, రజియా, సీఆర్‌పీ వసుంధర, ఉపాధ్యాయులు నాగేశ్వర నాయక్, నరసింహులు, నాగ శేషారెడ్డి, గొబ్రే నాయక్ పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



రాజకీయాలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి చేయాలని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు. గురువారం మదనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపి అదికారులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎంపిపి రెడ్డమ్మ వెలుగు చంద్రాలు ఎంపి మిథున్‌రెడ్డికి క్రేన్ సాయంతో గజమాలను మెడలో వేయించారు. రెండు గంటల పాటు ఎంపి ఎంపిడిఓ కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలతో అర్జీలు స్వీకరించి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజాసమస్యలను పరిష్కరించాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు. అభివృద్ధికి అడ్డపడకూడదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా, వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, వైసిపి కన్వీనర్లు దండు కరుణాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, నాయకులు ఎస్.ఎ.కరీముల్లా, బాబ్‌జాన్, దండుశేఖర్‌రెడ్డి, ఆవుల మల్లికార్జున, తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గంగమ్మకు హారతినిచ్చిన జగన్ మోహన్ రాజు

నందలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నందలూరు మండలానికి సంబంధించి లేబాక చెరువు నిండుకుండలా నిండి అలుగు పారుతున్న తరుణంలో ఎలైట్ హాస్పిటల్స్ బాలసుబ్రమణ్యం తో కలిసి తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గురువారం కృష్ణమ్మకు జల హారతి ఇచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతులంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, సొసైటీ చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సీనియర్ నాయకులు గంటా గోపి, నీటి సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, తిరుపతయ్య, విజయభాస్కర్, సర్పంచి చుక్క యానాది, చుక్కా రామయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి



చాపాడు. నవంబర్ 27. ప్రభాతవార్త :

ప్రస్తుత జీవనశైలిలో రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషారెడ్డి తెలిపారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యమే కాకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా పంట మార్పిడి చేపట్టడంతోపాటు డిమాండ్ ఆధారిత పంటల మొగ్గు చూపడంతోపాటు వ్యవసాయ నూతన విధానాలను అవలంబించడంతో వృద్ధి చెందుతారన్నారు. అనంతరం ఎంపీడీవో వీర కిషోర్ మాట్లాడుతూవందశాతం ఉచితంగా పండ్ల తోటల పెంపక పథకాన్ని చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దేవిపద్మలత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ప్రసన్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, వీఆర్వో రాజ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ

పెనగలూరు నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామం నందు సబ్ కలెక్టర్ రాజంపేట రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం మరియు చూడడం జరిగింది అలాగే రైతులను అడిగి ఏపీఎంస్ యాప్ ను పనితీరు తెలుసుకొని వాటి ఉపయోగాలను ప్రయోజనాలను రైతులను అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రజల నుండి వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు అలాగే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించిన ప్రోత్సాహక మొత్తము బ్యాంకు ఖాతాలో జమ అయిందా లేదా అని అడిగి తెలుసు కున్నారు అలాగే మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం సర్వే పురోగతిని సబ్ కలెక్టర్ కి గ్రామం వారీగా వివరించి మన మండలంలో 80 శాతం సర్వే పూర్తి అయిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దారి అమరేశ్వరి మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ మరియు సచివాలయ సిబ్బంది రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీరామ్ ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది.



## ఎలాంటి సంఘటనలైనా తక్షణమే స్పందిస్తా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త



వ్యాపారులపట్ల పోలీసులు వ్యవహరించిన తీరుతో వ్యాపారులు భయాందోళనలకు గురవుతున్నారని ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా తాను స్పందించి బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ప్రొద్దుటూరు వ్యాపారులకు భరోసా ఇచ్చారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ప్రొద్దుటూరులో బంగారు వ్యాపారి తనికంటి శ్రీనివాసులు, ఆయన తమ్ముడు తనికంటి వెంకటస్వామిలను కిడ్నాప్ చేసి, అత్యంత క్రూరంగా కొట్టిన విషయంలో ప్రొద్దుటూరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో ప్రధానంగా విజయవాడ నుండి అనధికారిక వ్యక్తి వచ్చి మాట్లాడారని తమకు సమాచారం ఉందని స్పష్టం చేశారు. పోలీసు అధికారి కాకుండా తుపాకీ గురిపెట్టి నిరపరాదులను ఎలా బెదిరింపులకు గురి చేస్తారని ప్రశ్నించారు. పక్కనే ఉన్న పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక డిఎస్పి కి ఈ కేసు వివరాలు అన్నీ తెలుసని, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. సెక్షన్లు మారుస్తారే కానీ ఇలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడేందుకే వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కేసు మార్చారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన సంఘటనకు ప్రొద్దుటూరు వ్యాపారస్తులు గత ఐదు రోజుల నుంచి భయాందోళనకు గురవుతున్నట్లు తనకు ఫోన్ ద్వారా తెలిపారన్నారు. పట్టణంలోని బంగారు, వెండి, వస్త్ర వ్యాపారులు చాలా రకాల వ్యాపార సంస్థలు ఉన్నాయని, అందరూ తమకు ఇలాంటి సంఘటన జరిగితే మా పరిస్థితి ఏంటి అని భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన తనకు ఫోన్ చేస్తే వారి ఇంటి వద్దకే తాను స్వయంగా వస్తానని, ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఇకమీదట ఎలాంటి చర్యలు జరగకుండా చూసే బాధ్యత శాసనసభ్యునిగా తనదే అన్నారు. ఇలాంటి సంఘటన జరిగిన దానికి తాము సిగ్గుపడుతున్నామన్నారు. జరిగిన సంఘటన గురించి డీఐజీ దృష్టికి , ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. ఒక అనధికారిక వ్యక్తి వద్ద తుపాకీ ఎలా వచ్చిందనీ ప్రశ్నించారు. ఇందుకు పూర్తి బాధ్యత ప్రొద్దుటూరు డిఎస్పి దే అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం





బద్వేలు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటి పరిధి తెలుగుగంగ కాలనీ నందు నూతనంగా నిర్మించిన శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం బ్రహ్మశ్రీ కనుమళ్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రాత:కాల పూజ జప పారాయణములు, దీక్షా హోమములు, మూలమంత్ర హోమములు, యంత్ర ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. బద్వేలు పట్టణంలోనే కోటి రూపాయలు వ్యవయంతో పలువురి దాతల సహకారంతో నిర్మాణం చేపట్టిన సీతారామస్వామి దేవాలయం పలువురు భక్తులను ఆకట్టుకునేలా నిర్మాణం చేపట్టారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఈ నెల 24వ తేది నుంచి ప్రతిరోజూ భక్తులు పూజలలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. గురువారం 30 అడుగుల ధ్వజస్థంభాన్ని భారీ క్రేన్లతో ప్రతిష్టించారు. ధ్వజస్తంబం నిలిపే సమయంలో భక్తాదులు జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగాయి. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటి సభ్యులు రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, బిజివేముల అంకిరెడ్డి, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, బోవిళ్ల సుబ్బారెడ్డి, మాచుపల్లె క్రిష్టారెడ్డి ,సాంబశివారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, భూమిరెడ్డి ఓబుళరెడ్డి, బోవిళ్ల సుబ్బారెడ్డి,వంకెల పెద్ద పోలిరెడ్డి, పలువురు భక్తాదులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటుచేశారు.

### నేడు సీతారామస్వామి కళ్యాణోత్సవం:

సీతారామస్వామి ఆలయ శుక్రవారం ఉదయం 10 గంట లనుంచి జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటలకు అన్న వితరణ కార్యక్రమం అనంతరం 2 గంటలకు స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నెరవేరిన మదనపల్లి జిల్లా కోరిక : ఎమ్మెల్యే



మదనపల్లె నవంబర్ 27 ప్రభాతవార్త

మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించిన అనంతరం విజయవాడ నుంచి తిరుపతి మీదుగా మదనపల్లికి వచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు నియోజవర్గ తెలుగు తమ్ముళ్లు కాశీరావుపేట వద్ద ఘన స్వాగతం పలికారు. 2021 నుండి మదనపల్లి జిల్లా సాధన సమితి పేరుతో రామసముద్రం నుండి గుర్రంకొండ వరకు పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుండి మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు విస్మరించబోనని మదనపల్లి ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇవ్వడం, ఆశలు పెంచుకున్న నియోజకవర్గ ప్రజల కోసం అసెంబ్లీలో మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని పలుమార్లు అభ్యర్థించారు. మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా హుటాహుటిన విజయవాడ తరలివెళ్లారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటన వెలువడింది. విజయవాడ నుంచి నేడు మదనపల్లికి చేరుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాషకు తెలుగు తమ్ముళ్లు అశేష జనావాహినితో అపూర్వ స్వాగతం పలికారు. మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని తెలుగు తమ్ముళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాశిరావుపేట నుండి ప్రారంభమైన ర్యాలీ సిటిఎం, ఆరోగ్యవరం, తట్టివారి పల్లి మీదుగా బాలాజీ కాలనీ, ఎస్టేట్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండుకు చేరుకున్నారు. అనంతరం బెంగళూరు బస్టాండులో జరిగిన చంద్రబాబుకు ధన్యవాద సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు.

## కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు యగ్నేష్ రెడ్డి

పీలేరు నవంబర్ 27 ప్రభాతవార్త:



మండలం ముడుపులు వేముల గ్రామం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ హేమ చంద్రారెడ్డి, కుమారుడు యగ్నేష్ రెడ్డి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 12 kSCA కు ఎంపిక అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లవోలు యగ్నేష్ రెడ్డి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ పోటీల్లో పాల్గొనడం, సంతోష దాయకమని, క్రికెట్ ఆటల పోటీల్లో పిన్న వయసులోనే ప్రతిభ కనబరుస్తూ రాణించాలని, అలాగే తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ అనేక విజయాలను సాధించే దిశగా ముందుకెళుతూ వారి ప్రోత్సాహంతో వారి కలను సాకారం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరాలని, కర్ణాటక రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశంలోనే ఇండియన్ క్రికెట్ స్థాయికి ఎదగాలంటూ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసలు కురిపిస్తూ దీవెనలు అందించారు.

## గుళికల మందు తిని బాలిక మృతి

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 27 ప్రభాత వార్త

మండలంలోని పందిళ్ళపల్లె పంచాయతీలోని జే వడ్డేపల్లికి చెందిన లక్ష్మీ ప్రసన్న 15 అనే బాలిక గురువారం గుళికల మందు తిని మృతి చెందినట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు పోలీసుల కథల మేరకు వివరాలు ఎలా ఉన్నాయి జే వడ్డేపల్లికి చెందిన లక్ష్మీ ప్రసన్న తన తల్లి బి ఎర్రగుడి గ్రామానికి పెళ్లికి వెళ్లిందని తాను కూడా పెళ్లికి వస్తానని తల్లిని కోరగా తల్లి పెళ్ళికి రావద్దు ఇంటి వద్దనే ఉండు తొందరలో తిరిగి వస్తానని ప్రసన్నతో చెప్పిందని పెళ్లికి తీసుకెళ్లలేదని మనస్థాపన చెందిన లక్ష్మీ ప్రసన్న పొలం కోసం తెచ్చిన గుళికల మందును తినడంతో విషయం తెలిసిన అమ్మ వెంటనే రాయచోటి ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు ఈ మేరకు పరిస్థితి విషమించబడతో తిరుపతి తీసుకు వెళ్తుండగా మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళల బద్రతపై అవగాహన



వేంపల్లె నవంబర్ 27 (ప్రభాత వార్త)

మహిళల బద్రతపై వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో మహిళా బద్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బద్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్‌లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అలాగే చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలీస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విఆర్ఓ పై తహసీల్దార్ కు ఫిర్యాదు

సిద్దవటం నవంబర్ 27 ప్రభాతవార్త

తన వద్ద విఆర్ఓ డబ్బులు తీసుకొని పని చేయలేదని విచారించి చర్యలు తీసుకోవాలని వి. వెంకట రామిరెడ్డి గురువారం తహసీల్దార్ ఆకుల తిరుమల బాబుకు ఫిర్యాదు చేశారు. భాదితుడు వి. వెంకట రామిరెడ్డి కథనం మండలం పెద్దపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 839 లో 453 సెంట్లు, 843 లో 1.18 సెంట్లు తనకు భూమి కలదన్నారు. సదరు భూమికి ఆన్లైన్ చేయిస్తానని సంబంధిత విఆర్ఓ తన వద్ద డబ్బులు తీసుకొన్నాడన్నారు. డబ్బులు తీసుకొని ఆన్లైన్ చేయలేదని, తన డబ్బులు కూడా వెనక్కి ఇవ్వలేదన్నారు. ఈ విషయమై స్పందనలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్‌కు కూడా అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ తన పని కాలేదని విఆర్ఓ పలకలేదన్నారు. కావున ఈ విషయమై సమగ్ర విచారణ చేసి తనకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ విషయమై తహసీల్దార్ ను వివరణ కోరగా బాధితుడు అర్జీ ఇవ్వడం జరిగిందని విచారిస్తామని తహసీల్దార్ తెలిపారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

దువ్వూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:

వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని అప్పుడే రైతుకు ప్రయోజనకరంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణంపల్లె, కానుగూదూరు గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు పడిన వారికి ఫోటోలు తీశారు. పెట్టుబడి సాయం కింద ఇస్తున్న ఈ డబ్బులు రైతులకు ప్రయోజనకరంగా ఉన్నాయని పలువురు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు పాటించాలన్నారు. అనవసరమైన ఎరువులు వాడరాదన్నారు. నత్రజని ఎక్కువ వాడటంతో పంట నాణ్యత తగ్గిపోతుందన్నారు. అలాగే అవసరం మేరకు పురుగు మందులు వాడాలన్నారు. పురుగు మందుల దుకాణాదారులు తమ విక్రయాల కొరకు కొన్ని రకాల మందులు ఇస్తున్నారని వాటిని వాడవద్దని సూచించారు. అలాగే పంట సాగు చేసే సమయంలోను, ఎరువులు వేసే సమయంలోను భూసార పరీక్ష చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడాలన్నారు. రైతులకు సబ్సిడీ పైన స్పిన్కర్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శోభారాణి పాల్గొన్నారు.

